# సమస్యను పరిష్కరించండి మహాప్రభూ..!



చాగలమర్రి, జూలై 28, ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణంలోని శెట్టివీడు బస్టాండ్‌లో రచ్చబండ వీధి దగ్గర నుంచి చింతలచెరువుకు పోయే రస్తా వరకు మురికి కాలువ నీరు పొంగి ప్రవహిస్తుండడంతో అక్కడి స్థానికులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆ బస్టాండ్ రోడ్డు అహోబిలం, పలు ప్రాంతాలకు, పల్లెలకు వెళ్లే మెయిన్ రహదారి కావడంతో వాహనాలు వచ్చి వెళ్లేటప్పుడు ఆ మురికి నీరు చిట్లీ పాదాచారులు, ద్విచక్రవాహనదారుల మీద పడుతున్నాయి. గత ఆరు నెలల కాలంగా మెయిన్ రోడ్డు వెంబడే వెళ్లే సైడ్ కాలువ పూడికతో నిండిపోవడంతో వచ్చిన నీరు రోడ్డు మీదకు వచ్చి నిల్వ ఉండడంతో చుట్టుపక్కల నివాసముండే ప్రాంతవాసులు, వ్యాపార సంస్థల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విధంగా ఉండడం వల్ల పలు రోగాలకు దారితీసే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడపాదడపా స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడ పూడిక తీసేందుకు ప్రయత్నిస్తున్నా పూర్తిగా తొలగించకపోవడంతో నీరు నిండినప్పుడుల్లా రోడ్డు మీదకు ప్రవహిస్తుంది. అటు అధికారులుకాని, నాయకులుకాని నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఈ విధంగా ఉండడం తెలిసినా కూడా స్పందించకపోవడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. రచ్చబండ మోటు నుండి చింతలచెరువు రస్తా దాటేంతవరకు ఒక అడుగు సిమెంట్ రోడ్డు ఎత్తు వేసి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేదంటే ప్రజలు రోగాలబారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పలువురు పేర్కొంటున్నారు.

## శరవేగంగా పెరుగుతున్న..
# శ్రీశైలం డ్యాం నీటినిల్వలు..!

**శ్రీశైలంప్రాజెక్టు, జులై28, ప్రభాతావార్త :** శ్రీశైలం జలాశయం నీటినిల్వలు శరవేగంగా పెరుగుతున్నాయి. 4 లక్షలకు పైగా క్యూసెక్యుల నీరు వచ్చిచేరుకుంటుంది. జలదారాలు రివ్వురివ్వు మంటూ శ్రీశైల గంగమ్మను చేరుతున్నాయి. కొనాసగుతున్న నీటితో జళకళను సంతరించుకుంది. వచ్చిచేరుతున్న వరద నీటిని జలశయం ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. శ్రీశైలం రిజర్వయర్ రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరిచి దిగువ నాగార్జునసాగర్ డ్యాంకు నీటిని విడుదల చేసేందుకు జలవనరులశాఖ అదికారులు సన్నద్ధం అవుతున్నారు. జలవిధ్యుత్ కేంద్రాల్లో జేన్‌కో అదికారులు ఉత్పత్తిని ముమ్మరంగా గావిస్తున్నారు. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసు లాడుతుంది. ఎగువన ఉన్నా జలాశయాలు నిండుకుండలను తలపిస్తూ ఉన్నాయి. శ్రీశైలం డ్యాం నుండి నీటిని విడుదల చేసేందుకు ఏపి జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శ్రీశైలం డ్యాం వద్దకు నేడో, రేపో చేరుకోని దిగువకు నీటిని విడుదల చేసేందుకు జలవనరులశాఖ అధికార యంత్రంగంకు అప్రమత్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం ఆదివారం 3 గంటల సమయానికి 872.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 152.8314 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 2,75,052 క్యూసెక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 18,953 క్యూసెక్యుల నీరు, సుంకేసుల నుండి 1,40,478 క్యూసెక్యుల నీరు మొత్తం 4,34,483 క్యూసెక్యుల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. శ్రీశైలం నీలంసాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 27,394 క్యూసెక్యుల నీరు అదే విధంగా రెండవ జల విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 33,583 క్యూసెక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.



# మంత్రాలయంలో.. ఉధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర..!

- నదీతీరంలో అధికారుల పర్యవేక్షణ
- నదీతీరంలోనే స్నానాలు చేస్తున్న భక్తులు

**మంత్రాలయం, జూలై 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వరా ్షలకు టిబిడ్యాం అధికారులు సుమారు 30 గేట్లుఎత్తి నీటిని తుంగభద్ర నదికి వదిలారు. దీంతో మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, మంత్రాలయం మండల అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా కౌతాళం మండలంలోని నదీతీర గ్రామాలైన మేళిగనూరు, నదిచాగి, గుడికంబాల, వల్లూరు కోసిగి మండలంలోని సాతనూరు, తుమ్మిగనూరు, అగసనూరు మంత్రాలయం మండలంలోని టి, నారాయణపురం, కాచాపుర ం, రాంపురం, మాధవరం, చెట్నహళ్ళి, మంత్రాలయం తదితర గ్రామాల ప్రజలకు ముందుగానే హెచ్చరికలు జారీచేశారు. పశువుల కాపరులు, రజకులు, గ్రామాల ప్రజలు ఎవరుకూడా తుంగభద్ర నదీతీరానికి వెళ్ళరాదంటూ ఆయా గ్రామాల్లో అధికారులు తెలియజేశారు. రైతులు ముందుగానే తమ పొలాల్లోని వ్యవసాయ మోటర్లను తీసుకున్నారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో ప్రత్యేక సెక్యూరిటీ, పోలీసులు, రెవిన్యూ అధికారులునిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులు ఎవరుకూడా నదిలోకి వెళ్ళరాదంటూ మైకులద్వారా హెచ్చరిస్తున్నారు, అయినా కొంత మంది భక్తులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న తుంగభద్ర నదిలోనే పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.



# కుల ఆదాయ సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల అగచాట్లు ఎన్నో.. ఎన్నెనో..!

## - తహాశీల్దార్‌లను నియమించండి..?

**నంద్యాల విద్య, జూలై 28, ప్రభాతవార్తః** పాఠశాలలు తెరిచి నెలరోజులు దాటిపోయింది. కుల ఆదాయ సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు రెవిన్యూ కార్యాలయం చుట్టు తహాశీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతూ ఎన్నో అగసాట్లు పడుతున్నారన్న విషయం అధికారుల దృష్టికి రాకపోవడం విశేషం. ఇక్కడ స్థానికంగా ఉన్న అధికారులను ఎన్నికల ముందు కోడ్ నిబంధనల మేరకు వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. తిరిగి నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఎవరి జిల్లాల వారు వెళ్లెందుకు అనుమతిస్తు ఉత్తర్వులు కూడ జారీచేసింది. ఇప్పటిదాక విద్యార్థులకు కులదాయ సర్టిఫికెట్ల కోసం తహాశీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు. కార్యాలయంలో రెగ్యులర్ తహాశీల్దార్ లేకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థుల చదువులు




ప్రశ్నార్థకంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రాలు లేకపోతే విద్యాసంస్థల్లో చేర్పించుకోమని అవి లేని యెడల విద్యార్థులను రావోద్దని చెప్పడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులకు చిత్తశుద్ధి ఉంటే నంద్యాలలోని మండల రెవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్‌లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. కళాశాలల్లో చేరాలన్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ కావాలన్నా కుల ఆదాయ సర్టిఫికెట్లు కంపల్సరిగా ప్రభుత్వం చేసింది. సమస్యను దృష్టిలో ఉంచుకొని అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ

- అభ్యర్థుల తుది జాబితా విడుదల
- మూడేళ్లుగా ఏకగ్రీవం - తొలిసారి ఎన్నికలు అనివార్యం
- చివరిరోజు ముగ్గురు నామినేషన్ల ఉపసంహారణ
- బరిలో నిలిచిన 10 మంది అభ్యర్తులు




**కర్నూలు మున్సిపల్, జూలై 28, ప్రభాతవార్త ః** కర్నూలు నగర పాలక సంస్థ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ ముగిసింది. ఈ ఎన్నికలు గడిచిన మూడేళ్లు ఏకగ్రీవం అవ్వగా, తొలిసారి ఈఏడాది ఎన్నికలు అనివార్యం అయ్యాయి. ఈఎన్నికలకు 15 మంది నామినేషన్లు వేయగా ఉపసంహారణ ప్రక్రియలో కార్పొరేటర్‌లు పి షాషావలి, షేక్ అహమ్మద్, కురువ మునెమ్మ, కటారి పల్లవి, సాంబశివరావులు మొత్తం 5 మంది తమ నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. దీంతో బరిలో 10 మంది ఉండనున్నారు. స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు ఆగష్టు 1న ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోనని నగర పాలక కౌన్సిల్ హాల్‌లో జరుగుతాయని కార్యదర్శి నాగరాజు, మేనేజరు చిన్నరాముడులు తెలిపారు. ఆదివారం నామినేషన్ల ఉపసంహారణ కార్యక్రమం ముగియగా కార్యదర్శి, మేనేజరు తుది జాబితాను విడుదల చేశారు. అభ్యర్థులుగా క్రాంతికుమార్ అన్నెపోగు 12వ వార్డు, చిట్టెమ్మ మిద్దె 31వ వార్డు, జుబైర్ అహ్మద్ పి 7వ వార్డు, నీలోఫర్ షేక్ 6వ వార్డు, షేక్ యూనుస్ బాష 10వ వార్డు, జక్కుల రమణమ్మ 24వ వార్డు, ఎం విక్రంసింహారెడ్డి 40వ వార్డు, యం విజయకుమారి 16వ వారు ్డ, ఎస్ శివమ్మ 15వ వార్డు, షేక్ షాజహాన్ పర్విన్ 3వ వార్డు అభ్యర్థులుగా నిలిచారు. ఈంసదర్భంగా కార్యదర్శి, మేనేజరులు మాట్లాడుతూ ఆగష్టు 1న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని అదేరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి లెక్కింపు ప్రక్రియ జరుగుతుందన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాలపై ..
# చేతులెత్తేసిన ప్రభుత్వం

- జీతాలపెంపు పేరుతో రోడ్డునపడ్డ వాలంటీర్లు
- ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి విమర్శ



**మంత్రాలయం, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల జీవితాల్లో సూపర్‌సిక్స్ పథకాలతో వెలుగులు నింపుతామని అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చినటిడిపి ప్రభుత్వం వాటిని అమలుచేయలేక ఇప్పటికే చేతులెత్తేసిందిని ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లకు జీతాలు పెంచుతామని చెప్పి ప్రస్తుతం వారిని రోడ్డున పడేశారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోందన్నారు. ప్రభుత్వంపై ప్రశ్నించిన వైసిపి నాయకులపై అక్రమంగా కేసులు నమోదుచేసి వేధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అదేవిధగా శాంతిభద్రతలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.

# మల్లన్న క్షేత్రానికి మాజీ ఈఓ.. ముమ్మర ప్రయత్నలు..!

## : నియేజకవర్గ ప్రజాప్రతినిధిని ప్రసన్నం అంటూ పుకార్లు...?




**శ్రీశైలంప్రాజెక్టు, జులై28, ప్రభాతవార్త** అష్టదశ జోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మల్లన్న క్షేత్రంలో ఓ మాజీ ఈఓ మరోమారు పాగావేసేందుకు సన్నద ం అవుతున్నాడని క్షేత్రంలో వాదనలు గుప్పుమంటున్నాయి. శివ...శివా శ్రీశైల మల్లన్న నీచెంతకు చేరేందుకు మాజీ ఈఓ ముమ్మర ప్రయాత్నల్లో ఎంత వరకు సఫలీకృతుడు అవుతాడోనన్న ప్రశ్నలు తలేత్తుతున్నాయి. ఈ నేపథ్యాంలోనే ఆ మాజీ ఈఓ పట్టువీడని విక్రమార్కుడిలా నియేజకవర్గ ప్రజాప్రతినిధిని ప్రసన్నం చేసుకుంటున్నాడన్న పుకార్లు కూడా శికార్లు చేస్తున్నాయి. ఈ కథ నిజ మేనా స్వామి...? గత ప్రభుత్వ హయంలో చక్రం త్రిప్పినాడన్న ఆ మాజీ ఈఓ మరల నీ దగ్గర పాగా వేసేందుకు ప్రయత్నలు ఎందుకు స్వామి...? ఈ మాజీ ఈఓకే ప్రభుత్వ పెద్దలు పట్టంకట్టుతున్నారన్న పుకార్లు కూడా లేకపోలేదు. ఈ మాజీ ఈఓ గతంలో ప్రస్తుత ప్రజాప్రతినిధి ప్రతిపక్ష పార్టిలో ఉన్నప్పుడు కొంత అనుకూలంగా వ్యవహరించడన్న సానుభూతిని చూపిస్తున్నరన్న వాదనలు కూడా క్షేత్రంలో ఊపందుకుంటున్నాయి. పాలనపరమై అంశాలలో పట్టుఉన్నావాడని, అబివృద్ధి ప్లాన్‌ను అవలింపు చేసుకున్నాడన్న కొంత చోరవను చూపిస్తున్నరన్న వాదనలు కూడా తేరపైకి వచ్చాయని క్షేత్రంలో గుసగుసలు వినబడుచున్నాయి. ఈ మాజీ ఈఓకు అప్పడు ఉన్న ధర్మకర్తల మండలితో కూడా పలు వివాదాలు రచ్చకేక్కిన సంఘటనలు కూడా మీడియా బట్టబయలు చేసిన విషయం కూడా ప్రజాప్రతినిధికి తెలిసిన సంగతేనని అంటూన ్నరు క్షేత్రంలోని కొందరు ఉధ్యోగులు. అ సమయంలో ఉద్యోగుల మధ్య కూడా గ్రూపు రాజాకీయాలకు కూడా తేరలేపడన్న అపవాదులు కూడా చర్చానీయాంశంగా మారాయి. శ్రీశైలక్షేత్రంకు స్పెషల్ గ్రేడ్ డ్యూప్యూటి కలేక్టర్ హోదా ఉన్న వ్యకి ్త ఆర్హత ఉంటుందని కొన్ని హిందు సంఘాలు, ప్రజా సంఘాలు గళం విప్పిన్పటికి అది కాస్త పెడచేవిన పెట్టి గత ప్రభుత్వ పెద్దలకు వీర విధేయుడిగా ఉండబట్టే స్పెషల్‌గ్రేడ్ డ్యూప్యూటి కలేక్టర్ హోదా లేకపోయిన పర్వాలేదు అని డ్యూప్యూటి కలేక్టర్ హోదా ఉంటే చాలనీ జిఓను సంపాదించాడన్న విమర్శలు వెల్లువెత్తిన్నాయి. మల్లన్న క్షేత్రంలో మళ్లి పాగా వేయాలన్నా సంకల్పం అ మాజీ ఈఓకు ఎందుకు పట్టినట్లో ఆ శ్రీశైల మల్లనే నిగ్గుతెల్చాలి. నియేజకవర్గ ప్రజాప్రతినిధి ప్రస్సన్నం ఆ మాజీ ఈఓ పట్ల ఎంత వరకు పనిచేస్తుందో వెచి చూడాలి. శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు ఐఎఎస్ క్యాడర్ కలిగిన వ్యక్తిని కార్యనిర్వహణాదికారిగా ప్రభుత్వం నియమిస్తే అబివృద్ధి మరింత వేగవంతం అవుతుందని క్షేత్రవాసులు చర్చించుకోవడం జరుగుతుంది. ఈక్రమంలోనే ఐఎఎస్ క్యాడర్ కలిగిన వ్యక్తి శ్రీశైలం ఈఓగా వస్తే వారి పాలనంతా ముక్కు సూటిగా ఉంటుందని తమకు అనుకూలమైన వ్యక్తి ఈఓ గా వస్తే రాజాకీయ నాయకుల పనులు చకచకగా సాగిపోతాయన్నా అలోచనలో కూడా ఉన్నట్లు రాజాకీయ వర్గాల సమాచారం. ఎది ఏమైన్నప్పటికి మల్లన్న క్షేత్ర పాలనకు అధికారిగా ఎవరిని నియమిస్తారో అన్నది క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ఈ క్షేత్రం తిరుమల తిరుపతి తరువాత రెండవ క్షేత్రంగా పేరోందిన క్షేత్రంగా ఉండడంతో ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఈఓను ఏమైన బదీలి చేయాల్సి వస్తే నూతన ఈఓను నియమించే ప్రక్రియలో ప్రభుత్వ పెద్దలు అచితూచి కార్యనిర్వహణాదికారిని నియమిచడం జరుగుతుందని మరో వైపు వాదనలు వినబడుచున్నాయి. ఈ క్షేత్ర పాలనాదికారిగా ప్రస్తుత ఈఓ సంవత్సర కాలం గడువు కూడా పూర్తి కాలేదన్న చర్చకూడా కోనసాగుతుంది. ఈ నేపథ్యాంలోనే క్షేత్రపాలనాధికారి మార్పు జరుగుతుందా...? జరగదా...? అన్న విషయంపై వెచిచూడాల్సి ఉంది.


# నివాస ప్రాంతాల మధ్య మరుగుదొడ్లు.. దోమలతో బెంబేలు..!

: కొత్తపేట చిన్న మదరస ఏరియాలో అక్రమ మరుగుదొడ్ల తో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు
: మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు.
: మరుగుదొడ్లు లికై దోమలతో చిన్నపిల్లలు, పెద్దలకు దురదలు బొబ్బలు.
: కాలనీవాసుల తరపున స్పందించిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు మోమిన్ ఫాతిమాభి, టిడిపి మైనార్టీ యువ నాయకులు షాకీర్ హుస్సేన్

**ఆత్మకూరు, 28 జూలై ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్తపేట చిన్న మదరస ఏరియాలో నివాసం ఉంటున్న ప్రజల మధ్యలో మరుగుదొడ్లను టాయిలెట్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు కాలనీ ప్రజలు మొరపెట్టుకున్నారు. స్థానిక చిన్న మదరస వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు లీకై దోమల పెడితే ఎక్కువ అయిందని మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు మోమిన్ ఫాతిమాభి, టిడిపి మైనార్టీ యువ నాయకులు షాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజలు నివాసముంటున్న ప్రాంతంలో అక్రమంగా మరుగుదొడ్లను నిర్మించి వాటిని మైంటైన్ చేయకుండా పైపులైన్లలో ఆ డ్రైనేజీ లీకై దోమలు అధికం కావడంతో చిన్నపిల్లలు, పెద్దలు దోమకాటుకు గురై పెద్దపెద్ద బొమ్మలు దురదలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాంతక రోగాలకు గురై మంచాన పడుతున్నారు. మదరసాలోని 120 మంది విద్యార్థులు ఆ లీక్ అయిన మరుగుదొడ్లలో కాల కృత్యాలు తీర్చుకుంటున్నారని, అధిక మొత్తంలో టాయిలెట్లు దుర్వాసన వెదజల్లుతూ ఉండడం తో మున్సిపల్ కమిషనర్కు హరిప్రసాద్ కు ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు భర్త మోమిన్ షాకీర్ హుస్సేన్ ఆదివారం మీడియా కు తెలిపారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు, లేనిపక్షంలో కాలనీ ప్రజలను తీసుకొని సంబంధించిన అధికారులను పై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.







# నంద్యాల ప్రజల శాశ్వత తాగు నీటి సమస్య పరిస్కారానికి కృషి


- మంత్రి యన్‌యండి ఫరూక్



**నంద్యాల, జూలై 28, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని శాశ్వత తాగు నీటి సమస్య పరిస్కారమునకు మంత్రి యన్‌యండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారము నంద్యాల పట్టణ ప్రజలకు మరో 20సంవత్సరా పాటు తాగు నీటి సమపస్య తలెత్తకుండా చేయడానికి కార్యచరణ ప్రణాళికలను తయారు చేస్తున్నారు. గతంలోఅయన మంత్రిగా ఉన్న సమయంలో తాగు నీటి ట్యాంకులు ఏర్పాట్లు చేశారు. 20సంవత్సరాలు క్రితముఅయన మంత్రిగా ఉన్న సమయం కు తగిన ట్యాంకులను గతంలో నిర్మించారు. కాని పెరిగిన జనాబా దృశ్యము ఇక్కడి తాగు నీటి సమస్యతో జనము అల్లాడుతున్నారు. 20సంవత్సరాల తర్వాత అయనను ప్రజలు ప్రత్యక్షంగా ఓట్లు వేసి గెలిపించారు. వారి రుణం తీర్చుకోవడానికి అయన కృషి చేస్తున్నారు అందులో బాగంగనే అదివారము మున్సపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి, మున్సపల్ డిఈఈ, ఎఈలను వెంట బెట్టుకుని యస్‌యస్ ట్యాంకు నిర్మాణమునకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. వెంటనే ట్యాంకు నిర్మాణమునకు అంచనాలు తయారు చేయాలని అదేశాలు జారీ చేశారు.

# విబిఆర్‌లో 1.35 టిఎంసిల నీటి నిల్వ

**పాములపాడు, జూలై 28, ప్రభాతవార్తః** వెలుగోడు బ్యాలెన్సి ంగ్ రిజర్వాయర్‌లో ఆదివారం నాటికి 1.35 టిఎంసిల నీరు నిల్వ ఉంది. బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ ఉప కాల్వ ద్వారా 5,700 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. వెలుగోడు జలాశయం నుంచి 1 ఎల్, 1 ఆర్ కాల్వలకు నీటి విడుదల చేపట్టడం లేదు. ఎగువన వరదనీరు శ్రీశైలం జలాశయంలోకి వచ్చిచేరుతుండడంతో విబిఆర్‌లోకి నీటి విడుదల పెంచే అవకాశం ఉన్నట్లు తెలుగుగంగా అధికారులు తెలిపారు. ఇలా ఉండగా జలాశయం నుంచి నంద్యాల పట్టణానికి తాగునీటి అవసరాల నిమిత్తం అమృత్ పథకం కింద 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



# శాంతిభద్రత పరిరక్షణే లక్ష్యం: సిఐ రాజారెడ్డి

**నంద్యాల క్రైం, జూలై 28, ప్రభాతవార్త:**
శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా ఫుట్‌పె ట్రోలింగ్ నిర్వహణ చేపట్టినట్లు టూటౌన్ సిఐ రాజారెడ్డి తెలిపారు. ఆదివారం తమ ఇలాకలోని పలు ప్రాంతాలను ఎస్‌ఐ నవీన్‌బాబుతో పాటు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. నంద్యాల పట్టణంలోని దేవనగర్, విసి కాలనీ, పద్మావతీనగర్, ప్రభుత్వాసుపత్రి, టెక్కె, మార్కెట్‌యార్డు, గిరినాథ్ సెంటర్, ఎస్‌బిఐ కాలనీ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ టూటౌన్ సిఐ రాజారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌బాబు అధ్వర్యంలో సిబ్బంది సహాయంతో కాలినడకన గస్తీ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ కాలినడకన గస్తీ నిర్వహించడం వల్ల శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ జరుగుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం నియంత్రించడంతో పాటు రహదారుల ప్రమాదాల నివారణ, అనగా కొందరు షాపు యజమానులు దారికి అడ్డంగా వారికి సంబంధించి వస్తువులను వుంచి వచ్చి పోయే ప్రయాణికులకు ఆటంకం కలిగించకుండా చేయడం జరుగు తుందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచడంతో పాటు పోలీస్ అధికారులకు, సిబ్బందికి తమ పోలీస్‌స్టేషన్‌పరిధిపై పట్టుబిగించుకొని నేర నియంత్రణ సులభం అవుతుందన్నారు. రహదారుల్లో మహిళలు, చిన్న పిల్లలపై పోకిరిలు చేసే వెకిలిచేష్టాలను అరికట్టవచ్చన్నారు. విజుబుల్ పోలీస్‌లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నంబర్‌ప్లేట్ లేనివాహనాలు సీజ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## రాంపురం మాజీ సర్పంచ్ షేక్ లడ్డు రాజాబి అనారోగ్యంతో మృతి



**తుగ్గలి, జూలై 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ షేక్ లడ్డు రాజాబి(90) ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలం నుండి ఆమె అనారోగ్యానికి గురికావడంతో ఇటీవల ఆపరేషన్ కూడా చేయించారు. అనారోగ్యంతో మృతిచెందిన షేక్ లడ్డు రాజాబి కుటుంబ సభ్యులు మూడు పర్యాయాలు రాంపురం గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆమె భర్త షేక్ లడ్డు కాసీం కూడా సర్పంచ్‌గా గతంలో ఎన్నికయ్యారు. అలాగే ప్రస్తుతం సర్పంచ్‌గా షేక్ లడ్డు కమల్ భాష ఆమె కుమారుడే. ఈమె మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారులు శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్, స్థానిక ఎంపిటిసి పుష్పవతి, స్థానిక వైసిపి నాయకులు వెంకటేశు, గంగాధర్, ఓబులేసు, గోవిందరాజులు, బద్రి, రాంపురం కొట్టాల సయ్యద్ హుస్సేన్ భాష, అలాగే మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, రాంపురం గ్రామ పంచాయతీ ప్రజలు సంతాపం తెలిపారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం



**హోళగుంద, జూలై 28, ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో పింజారి కాసీం సాబ్, శేఖమ్మ దంపతులకు ముగ్గురు పిల్లలు వున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో పిల్లలు అనాథలయ్యారు. అనాథ పిల్లలను చూసి చలించిపోయిన హోళగుంద నూర్‌భాషా దూదేకుల సంఘం నాయకులు సంఘం తరుపున రూ.20వేలు నగదు, 3ప్యాకెట్ల బియ్యం ఇవ్వడం జరిగిందని ఆ సంఘం నాయకులు పీరన్న, పీర్‌సాబ్, సాయిబన్న, రంజాన్, కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసీం సాబ్, శేఖమ్మ దంపతులకు ముగ్గురు పిల్లలున్నారని వారిలో ఆశాబీ 15ఏళ్ల వికలాంగురాలు, సబియా 10ఏళ్లు, ఆఫ్రిన్ 8ఏళ్ల పిల్లలు ఉన్నారన్నారు. నాలుగేళ్ల క్రితం అనారోగ్యం కారణంగా తండ్రి కాసీంసాబ్ మృతిచెందాడని ఆనాటి నుండి తల్లి శేఖమ్మ కూలీ పని చేసుకుంటూ పిల్లలను పోషించేదన్నారు. తల్లి కూడా కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారన్నారు. వీరికి ప్రతిఒక్క రాజకీయ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంధ సంస్థలు సహాయం చేసి ఆదుకోవాలన్నారు. ముగ్గురు పిల్లల జీవనం సాగేందుకు చాలా కష్టంగా ఉందని పిల్లలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారి బంధువులు తెలిపారన్నారు. విషయం తెలుసుకున్న హోళగుంద నూర్‌భాషా దూదేకుల సంఘం నాయకులు గూళ్యం గ్రామానికి చెందిన దూదేకుల సంఘం పెద్దలతో కలిసి చర్చించి రూ.20వేల నగదు, 3ప్యాకెట్ల బియ్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వారిని ఆదుకునేందుకు దూదేకుల సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఈ పిల్లల ఉన్నత చదువులకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

## అభివృద్ధి పనులు బిల్లులు పెండింగ్‌లో పెట్టడం సరికాదు

- దళిత సర్పంచ్ అయిన తనను అవమానిస్తున్నారని వాపోయిన యంకప్ప
- పంచాయతీ కార్యదర్శి నగేష్‌పై చర్యలు తీసుకోవాలి



**కౌతాళంరూరల్, జూలై28, ప్రభాతవార్త;** మండలంలోని కాత్రికి గ్రామ పంచాయతీ దళిత సర్పంచ్ అయిన తనను పంచాయతీ కార్యదర్శి నగేష్ కావాలనే అవమానిస్తున్నారని, కులం పేరుతో దూషిస్తున్ననడని, తాను చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారని సర్పంచ్ యు.యంకప్ప వాపోయారు. ఈ మేరకు ఆదివారం ఆయన జిల్లా పంచాయతీ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినా వాటికి బిల్లులు తీర్మానం చేయాలని కోరగా ఇంతవరకు విడుదల చేయలేదన్ననరు. బిల్లులు పెట్టాలని కోరగా, 20 శతం లంచం ఇవ్వనిదే చేయమని కొందరు కరాఖండీగా తేల్చి చెబుతున్నారన్నారు. మూడు నెలల క్రితం గ్రామం మొత్తం శశనిటేషన్ చేయించినా ఇంకా బిల్లు పెట్టలేదన్నారు. గ్రామంలో రోడ్డు సరిగా లేకపోతే దీనికి గ్రావెల్ వేయించడం జరిగిందన్నారు. బిల్లులు పెట్టడం లేదన్నారు. తనకు కార్యాలయంలో కూర్చొనేందుకు సీటు కూడా లేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి కాత్రికి గ్రామ పంచాయతీ కార్యదర్శి నగేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కులం పేరుతో దూషించినందుకు సదరు వ్యక్తిపై ఎసీ్స, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేస్తామన్నారు.

## కొత్త చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**కర్నూలు, జూలై 28, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అదేశాల మేరకు కర్నూలు కేంద్రంలోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో మహిళా పిఎస్ డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో మహిళా పిఎస్ సిఐటి అబ్దుల్ గౌస్, మహిళా పిఎస్ ఎస్‌ఐలు కలిసి నూతన చట్టాలపై మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం మహిళా పోలీసులకు, మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన కొత్త చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్) మరియు భారతీయ సాక్ష్యా అధినియం (బిఎస్‌ఎ) కొత్త, పాత చట్టాల్లో మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్దతుల్లో మార్పు వస్తుందని ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతిఒక్కరు నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఏఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి, చార్జ్‌షిట్ ఎలా తయారుచేయాలని దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహారించాలి. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాల్సి ఉంటుందని మహిళా పిఎస్ పోలీస్ అధికారులు మహిళా పోలీసులకు తెలిపారు.

## చట్టం ముందు అందరూ సమానులే... ; డీయస్పీ

- ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**కౌతాళంరూరల్, జూలై28, ప్రభాతవార్త;** చట్టం ముందు అందరూ సమానులేనని, చట్టాల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని డీయస్పీ శివనారాయణస్వామి పేర్కొన్ననరు. ఈమేరకు ఆదివారం కౌతాళంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, వీటి గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. చట్టం దృష్టిలో పెట్టుకొని సమాజంలో కలిసిమెలిసి నడవాలన్నారు. పాత తరానికి, కొత్త తరానికి చాలా మార్పులు జరిగాయని, సమాజం పట్ల క్రమశిక్షనతో ఉండాలన్నారు. ఎవరైనా చట్టాన్ని కాదని ఉల్లంఘించారో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోసిగి సీఐ జి.ప్రసాద్, ఎస్‌ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్, మారెప్ప, కురువ వీరేష్, లక్కే గోవిందు, ముక్కన్న, చిన్న సిద్ధయ్య, రాజబాబు, కాకం రామాంజనేయులు, జనసేన రామాంజనేయులు, సీపీఎం మల్లయ్య, రమేష్, చిరు, అమ్ముమలీ, కృష్ణ, రాజు, గురు, భీమ, సల్మాన్, మరేగౌడ, షేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈబిసి కాలనీ, మాంకాలమ్మ దేవాలయం వద్ద అభివృద్ధి పనులు



**హోళగుంద, జూలై 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుందలోని ఈబిసి కాలనీ, సులువాయి రోడ్డులో మాంకాలమ్మ గుడి దగ్గర 8,9,4వ వార్డులలో ఎంపిపి, వార్డుమెంబర్ల ఆద్వర్యంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వార్డులలో ప్రజలు ఇళ్లు కట్టుకున్నా కరెంటు స్థంబాలు దూరంగా ఉన్నందున కట్టెలు పాతుకుని లేదా వేరే ఇళ్ల మీద నుంచి వైర్ లాక్కొని దూరంలో ఉన్న కరెంటు స్థంబాల నుంచి కనెక్షన్ తీసుకున్నారు. వర్షాలు, పెద్దగా గాలి వచ్చినప్పుడు కరెంటు తీగలు తెగి ప్రమాదంగా మారుతుండడంతో కాలనీలో వీధిదీపాలు లేకపోవడంతో విషసర్పాలు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడడం చూసి వార్డు సభ్యులు హమీద్, అబ్దుల్ రెహమాన్, సుభాన్‌లు సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తెలిపి అర్జీ ఇచ్చారు. కొత్త స్థంబాల కోసం గత ఏడాది నుండి విద్యుత్ అధికారుల చుట్టూ తిరిగిన తర్వాత విద్యుత్ ఏఈ ఓబలమ్మ 22నూతన స్థంబాలను ఇవ్వడం జరిగిందని వార్డు సభ్యులు తెలిపారు. ఈ స్థంబాలను ఈబిసి కాలనీలో 11, సులువాయి రోడ్డు మాంకాలమ్మ గుడి వద్ద 11స్థంబాలు పాతడం జరిగిందన్నారు. కొత్త విద్యుత్ స్థంబాలు ఇచ్చిన విద్యుత్ ఏఈ ఓబులమ్మకు, సమస్యను గుర్తించిన పరిష్కరించేందుకు కృషి చేసిన ఎంపిపి తనయుడు ఈసా, వార్డుమెంబర్లు సుభాన్, అబ్దుల్ రహిమాన్, హమీద్‌లకు ఆదివారం ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. పాతిన స్థంబాలకు కొత్త వైరింగ్ లాగించి లోఓల్టేజ్ సమస్యను తీర్చాలని కాలనీవాసులు కోరారు.

## సీనియర్ పాత్రికేయుడు మహమ్మద్‌ఆలీ మృతి



**నందికొట్కూరు, జూలై 28, ప్రభాతవార్త:**
సీనియర్ పాత్రికేయుడు విశాలాంద్ర విలేకరి మహమ్మద్‌ఆలీ (84) శనివారం రాత్రి ఆనారోగ్యంతో మృతి చెందారు. గత 40 సంవత్సరాలుగా పత్రిక రంగంలో రాణించిన మహమ్మద్‌ఆలీ మృతి తీరనిలోటని ఆయన సన్నిహితులు, తోటి విలేకరులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే టి.డి.పి. నాయకులు గౌరు వెంకటరెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, సి.పి.ఐ. నాయకులు విరఘురాంమూర్తి మృతదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ యూనియన్ జర్నలిస్టు జిల్లా కార్యవర్గ సభ్యులు, గౌరవ అధ్యక్షులు జి.రామాంజనేయులు (వార్తా), అధ్యక్షులు నగేష్ (సాక్షి), జిశేఖర్, శ్యాంమద్దూరు (ప్రభ), గుంపుల వేంకటేశ్వర్లు, మల్లికార్జున ఘనంగా నివాళీలు అర్పించారు.

## ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**దేవనకొండ, జూలై 28, ప్రభాతవార్త**
జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిన కొత్త చట్టాలపై పాత చట్టాలలో మార్పులు, చేర్పులలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సిఐ కె శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా ఎస్‌పి జి బిందు మాధవ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ మండల ప్రజలు గొడవలు, ఘర్షణలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవనం గడపాలని సూచించారు. ప్రతిఒక్కరు కూడా చట్టాలకు లోబడి నడుచుకోవాలని అలాకాకుండ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు గైకొంటామన్నారు. కొత్త చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్దతుల్లో మార్పు, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు అనుకూలంగా ఉన్నాయన్నారు.



## జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు



**చాగలమర్రి, జూలై 28, ప్రభాతవార్త:**
జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డిల సూచనల మేరకు ఆదివారం చాగలమర్రి పట్టణంలోని 17వ వార్డులో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు అచ్చమ్మగారి సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన సభ్యత్వ నమోదు పొందిన వారికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం, పలు సంక్షేమ పథకాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అబ్దుల్లా, ముల్లా షబ్బీర్, లింగారెడ్డి, కొట్టాలపల్లె బ్రదర్స్, నాసారి ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసిన విశ్రాంత ఉద్యోగులు

**నంద్యాల, జూలై 28, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను నంద్యాల విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు టి రాజగోపాల్, మాజీ ప్రధాన కార్యదర్శి కెసి సుబ్బరాయుడు, గౌరవ సభ్యులు వై దీకయ్య, కె ఆనంద్, ఏ నారాయణ, డి గఫూర్, రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా విభజన అంశాలు సాధించాలి : సిపిఎం

**ఆత్మకూరు జూలై 28 ప్రభాతవార్త**
ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ రణధీర్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 అధికారంలోకి రాకముందు బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా 15 సంవత్సరాలు ఇస్తామని చెప్పారు, కానీ దాదాపు



11 సంవత్సరాలు అవుతున్న నేటికీ ఆచరణలో అమలు కాలేదు అన్నారు. కావున ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన పార్టీ భాగస్వామిగా ఉన్నారు. కాబట్టి పట్టుపట్టి సాధించాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఇది ఎంతో కీలకమైన అంశం విభజన సందర్భంగా ప్రకటించిన అనేక పథకాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రద్ధ తీసుకొని అన్ని పక్షాలు కేంద్రం నుంచి సత్వర న్యాయం జరిగేటట్లు చూడాలని సిపిఎం పార్టీగా కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మంజుల, స్వాములు, నాగేశ్వరరావు, సురేంద్ర, సద్దాం హుస్సేన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డా వెంగళరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

- ప్రభుత్వ పథకాల్లో బుడ్డా వెంగళరెడ్డి పేరును చేర్చాలి
- డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్నభోజన పథకానికి నామకరణం చేయడం హర్షించదగ్గ విషయం
- జిల్లా టెలికాం మాజీ అడ్వయిజర్ మెంబర్ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, జూలై 28, ప్రభాతవార్త:**



బుడ్డా వెంగళరెడ్డి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ సంక్షేమ ఫలాల్లో బుడ్డా వెంగళరెడ్డి పేరును నామకరణం చేయాలని జిల్లా టెలికాం మాజీ అడ్వయిజర్ మెంబర్, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల బీసీ రాజారెడ్డి కారా ్యలయం నందు పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఉయ్యాలవాడ గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో నల్లపురెడ్డి, వెంకటమ్మ దంపతులకు బుడ్డా వెంగళరెడ్డి జన్మించడం జరిగిందన్నారు. బుడ్డా వెంగళరెడ్డి పెద్దగా చదువుకోకపోయినా తన తల్లి నుంచి దాన గుణాన్ని, గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అదే విధంగా బుడ్డా వెంగళరెడ్డి అపరదానశీలిగా మారి తన జీవితంలో పేద ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు. బుడ్డా వెంగళరెడ్డి కాలంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనలో డొక్కల కరువు వచ్చినప్పుడు తన యొక్క ధాన్యగారాన్ని మొత్తం పేద ప్రజలకు పంచి వేల మందికి అన్నదానం చేయడం జరిగిందన్నారు. తన ఆస్థిపాస్తులను పేద ప్రజల కోసం వినియోగించడం జరిగిందని బీసీ రాజారెడ్డి గుర్తు చేశారు. ఈ మేరకు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం బుడ్డా వెంగళరెడ్డి సేవలను గుర్తించి బంగారు కంకణంతోపాటు బిరుదు ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటి మహానీయుడు ఆయన సేవలను ఈనాటికి కూడా జానపద కళాకారులు రైళ్లల్లో ఎంతో మంది బుడ్డా వెంగళరెడ్డి పాటలను పాడుతూ, కీర్తిస్తూ జీవనం సాగిస్తున్నారని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలియజేశారు. అలాంటి మహానుభావుడి సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబులు గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో బుడ్డా వెంగళరెడ్డి పేరును కూడా చేర్చాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. అదే విధంగా మన జిల్లాకు చెందిన మంత్రులు కూడా బుడ్డా వెంగళరెడ్డి సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని బుడ్డా వెంగళరెడ్డి పేరును ప్రభుత్వ పథకాల్లో నామకరణం చేయాలన్నారు.

**డొక్కా సీతమ్మకు సముచిత స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయం** - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి : అన్నదాత, అన్నపూర్ణగా పేరు పొందిన డొక్కా సీతమ్మకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించడం జరిగిందని వారి సేవలను గుర్తించి మధ్యాహ్న భోజన పథకంలో డొక్కా సీతమ్మ పేరును నామకరణం చేయడం చాలా సంతోషకరమైన విషయమని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబులకు బీసీ రాజారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెండింగ్‌లో ఉన్న స్కావెంజర్స్ వేతనాలను ఇవ్వాలి



**పత్తికొండ, జూలై 28, ప్రభాతవార్త**
పెండింగ్‌లో ఉన్న స్కావెంజర్స్ వేతనాలను తక్షణమే ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య, నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, స్కావెంజర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుంకమ్మలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 10సం॥లుగా ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్స్‌గా పనిచేస్తున్నా ఇంతవరకు 23నెలలుగా వేతనాలు చెల్లించకుండ కాలయాపన చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కావెంజర్స్ పట్ల రాజకీయ వేధింపులకు పాల్పడుతూ అధికార పార్టీకి అనుకూలమైన వారికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్కావెంజర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్కావెంజర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సిద్దమ్మ, నాయకురాళ్లు సాలమ్మ, జ్యోతి, మహదేవమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ



**హొళగుంద, జూలై 28, ప్రభాతవార్త :**
విద్యార్థుల సంక్షేమాన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు గాలికి వదిలేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామంలో ఉన్న సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగ మాట్లాడుతూ బాలుర వసతి గృహం సమస్యలకు నిలయంగా మారిందన్నారు. సాంఘీక సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.68లక్షల50వేలతో సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహానికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా హాస్టల్‌కు మంజూరు చేయలేదన్నారు. రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలన్నారు. బాత్‌రూంలు, టాయిలెట్స్, స్నానపు గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని దీంతో విద్యార్థులు బాత్‌రూంకు బయటకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, ట్రంకు పెట్టెలు, దుప్పట్లు లేవని వెంటనే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల కాస్మొటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రమేష్, శ్రీకాంత్ మల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద వైశుకుటుంబాలకు అండగా వైశ్య సహాయ వారధి సంఘం

**నంద్యాల, జూలై 28, ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల పట్టణంలో ఐదు సంవత్సరాలుగా వైశ్యసహాయివారధి సంఘం నిరుపేదల వైశ్యులను అదుకుంటు వారి కుటుంబాలకు తోడు నిలుస్తుందని సంఘం ప్రసిడెంట్ వేణుగోపాల్(గోపి) అన్నారు. నంద్యాల పట్టణంలో వైశ్య సహాయ వారధి సంఘం ఏర్పాట్లు చేసి ఐదు సంవత్సరాలు అవుతున్న సందర్భముగా 10నిరుపేద వైశ్యకుంటుంబాలకు నెల సరిపడు నిత్యావసర సరుకులు అందించారు. వైశ్య సహాయ వారధి ఇవే కుండా పేద వైశ్యులకు విదా ్యదీవెన కింద చదువుతున్న విద్యార్థులకు స్కూలు ఫీజు కొరకు సహాయం కూడా అందిస్తుంది. అందులో బాగంగా అదివారము ఉదయంయ వైశ్య సహాయ వారదిసంఘ ం తరుపులు 10కుటుంబాలకు సరుకులు, అలాగే విద్యా దీవెన సహయంనిదిని అందించారు. ఈ కార్యక్రమంలో మప్రసిడె ంట్టఓ పాటు సెక్రటరీ రమేష్‌మరియు కమిటి సభ్యులు హరీష్, సత్య, మణికంఠ, సుధీరు కర్నాటి సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో నాయకులు దోచుకున్న ప్రజాధనాన్ని ప్రజలకు పంచిపెట్టాలి..!

- ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్



**ఆదోని రూరల్, జూలై 28, ప్రభాతవార్త :** వైసిపి పాలనలో జగన్‌రెడ్డి, నాయకులు దోచుకున్న ప్రజాధనాన్ని స్వాధీనం చేసుకుని ప్రజలకు పంచిపెట్టాలి ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం బుద్దిస్ట్ మైనార్టీ జిల్లా కార్యదర్శి రామలింగయ్య ఎంహెచ్‌పిఎస్ సభ్యత్వం తీసుకుని సంస్థలోకి చేరారు. నూర్ అహ్మద్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు షారుఖ్ షబ్లీ ఆదేశాల మేరకు జిల్లాలో సంస్థ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఇక ప్రజల చేతుల్లో ఘోరమైన పరాజయం చవిచూసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇంకా నియంతృత్వ పోకడలు వదలకపోవడం ఆయనలో ప్రజాస్వామ్యం పట్ల ఉన్న చిన్న చూపుకు సాక్ష్యమన్నారు. ప్రజాతీర్పును హుందాగా స్వీకరించకపోగా తన మూర్ఖమైన ప్రవర్తన శైలితో గాయపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత నాశనం చేస్తున్నాడన్నారు. కాబట్టి సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలు జగన్‌రెడ్డి పాలనలో జరిగిన దోపిడి, అవినీతి, అరాచకాలపై తక్షణమే కేసు నమోదు చేసి జగన్‌రెడ్డిని జైలులో వేయాలన్నారు. గుంటూరు సీటు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పినట్లు జగన్‌మోహన్‌రెడ్డి అనే వ్యక్తి రోడ్లపై ఎంత తిరిగితే అంతగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగడం తగ్గిపోతుందన్నారు. తనను చిత్తుచిత్తుగా ఓడించిన రాష్ట్ర ప్రజలను నాశనం చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శపథం చేసినట్లు ఉందని అందుకు ఏపికి పెట్టుబడులు రాకుండ ఢిల్లీ స్థాయిలో జగన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను బదనాం చేసే కార్యక్రమం పెట్టుకున్నట్లుందన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షేమం కోసం జగన్‌రెడ్డిని ఆయన చేసిన దోపిడీ పాలనపై కేసులు పెట్టి ఆయనను జైలులో నిర్బంధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమగ్ర విచారణ చేపట్టి జగన్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు హసన్, వసీమ్ సాహెబ్, షకీల్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- పత్తికొండ రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



**తుగ్గలి, జూలై 28, ప్రభాతవార్త :** నూతన చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పత్తికొండ రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో గ్రామ ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర ్భంగా సిఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దని కోర్టుల ద్వారా ప్రతిఒక్కరికి న్యాయం పొందే హక్కు ఉందని ప్రజలకు సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఇరువర్గాల మద్య సమస్యలు తలెత్తినప్పుడు ఆ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కుల, మతాలకు తారతమ ్య భేదాలు లేకుండ గ్రామస్తులందరు ఒకే తాటిపై నిలవాలని కోరారు. ఏదైన సమస్య ఉంటే నేరుగా పోలీస్‌స్టే ్షన్‌కు వచ్చి ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శ్రీనివాసులు, హరిబాబుతో పాటు గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్‌టియు రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులుగా మహదేవప్ప ఎన్నిక పట్ల హర్షం



**ఆదోని, జూలై 28, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఎస్‌టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆదోని మండలానికి చెందిన ఎస్‌టియు సీనియర్ నాయకుడు, రాష్ట్ర కౌన్సిలర్ బి మహదేవప్ప రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులుగా ఎంపిక కావడం పట్ల ఎస్‌టియు ఆదోని, కౌతాళం మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష ్ణ, సుధాకర్‌బాబు, గురుసాగర్, తాయన్న, ఎస్ ఖాదర్‌భాషలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎస్‌టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి యంసి సుంకన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కొరకు నిరంతరం పోరాటం చేసే వ్యక్తి మహదేవప్ప అని ఎస్‌టియు రాష్ట్ర అనుబంధ కమిటీలో చోటు కల్పించడం సంతోషదాయకమని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు మరింత కృషి చేయాలని కోరారు. మహదేవప్పకి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకు ఎస్‌టియు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, ఎస్‌టియు జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కో ఆర్థిక కమిటీ సభ్యులు షేక్షావలి, అంజనయ్య తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో ఆర్‌అండ్‌బీ రిటైర్డ్ డీఈ మృతి

- మృతికి సంతాపం తెలిపిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, జూలై 28, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని స్థానిక కొండపేట కాలనీకి చెందిన ఆర్‌అండ్‌బీ రిటైర్డ్ డీఈ జిక్రియా అలీబేగ్(70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి అలీబేగ్ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ రాజారెడ్డి వెంట పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీఎన్ఆర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హొళగుంద, జూలై 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు పంపన్నస్వామి, మహేష్ స్వాములు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ తదితర పూజలు నిర్వహించారు. భక్తులు, మహిళలు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వకలియిక



**వెలుగోడు, జూలై 28, ప్రభాతవార్త:** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెఎట్టు నీడలో ..అన్న సినీ గేయం ఈ విద్యార్థులకు అక్షరాలా సరిపోతుంది. శ్రీ నీలం సంజీవరెడ్డి డిగ్రీ కళాశాలలో 1985 నుండి 1988 సంవత్సరంవరకుకలిసి చదువుకున్నారు. వీరంతా వృత్తిరిత్యా, ఉద్యోగరిత్యా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్నప్పటికి తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించుకునే అవకాశం కోసం ఎదురు చూసి ఆదివారం అపూర్వకంగా కలుసుకున్నారు. వారందరు ఒకరినొకరు కలుసుకొని పరిచయం చేసుకుంటు ఆనందంగా గడిపారు. ముందుగా తమ విద్యాబుద్దులు నేర్పి స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం సరస్వతి పూజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యను నేర్పిన కరస్పాండెంట్ రత్నస్వామి, అధ్యాపకులు రాంభూపాల్‌రెడ్డిని, శ్యాంప్రసాద్ శర్మ, హాసన్, వెంకటస్వామి, వెంకటనారాయణలను పూలమాలలు వేసి దుశ్శాలులతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు జన్మనిచ్చిన తల్లి దండ్రులను, గురువులను చదువుకున్న కళాశాలను, పుట్టిపెరిగిన ఊరును ఎప్పటికి మరువరాదన్నారు. నిర్వాహకుడు ఎం.జయరామిరెడ్డిని మిత్రబృందం అభినంధించారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్టీ. అసిస్టెంట్ కమీషనర్ ఆర్.రామచంద్రమూర్తి, తెనాలి మున్సిపల్ కమీషనర్ శేషన్న, అంబాల ప్రభాకర్‌రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ, శ్రీనువాసులు, పుల్లయ్య, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైసీపీ కార్యకర్త మృతి

**నందవరం, జూలై 28, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త జైన్ పోగు సత్యరాజు గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక, గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం బుట్టా రేణుక కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసి వైసీపీ పార్టీ తరుపున ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈసమయంలో బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతూల్, వైసీపీ మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం లక్ష్మీనారాయణరెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు వీరుపాక్షిరెడ్డి, పెద్ద ఈరన్న, సర ్పంచ్ మద్దేశ్వరీ, మాజీ సర్పంచ్ స్వామిదాస్, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి 200కుటుంబాలు చేరిక



**దేవనకొండ, జూలై 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని ఎస్‌సి కాలనీలో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ తెర్నేకల్ వెంకప్ప సమక్షంలో చంటిబాబు, డిజె రంగస్వామి, ముక్కెళ్ల గబ్బర్‌సింగ్ ఆధ్వర్యంలో 200కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని దీని ద్వారా రూ.5లక్షల ఇన్సూరెన్స్, రూ.50వేల మెడికల్ కుటుంబాలకు భరోసా ఉంటుందన్నారు. గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తాను అన్ని వేళల ముందుంటానన్నారు. దేవనకొండలో డిఎన్‌టి హాస్టల్, మోడల్ స్కూల్ ఏర్పాటుకు, విద్యార్థులకు ఆటస్థలం, వలసల నివారణకు తనవంతు కృషి చేస్తానన్నారు. మండలంలో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల కల్పనకు పాలకులు, అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కొత్తపేట వీరేష్, వీర మహిళ సరోజ, మండల నాయకులు జగదీష్, ఉచ్చీరప్ప, రామాంజనేయులు, ఆంటోని, నందు, ముత్యాల రాముడు, బాలు, భంగిమల్లయ్య పాల్గొన్నారు.

## ఏషియన్ కరాటే జడ్జ్‌గా కర్నూలు నివాసి జగదీష్ కుమార్ ఉత్తీర్ణత



**కర్నూలు విద్య, జూలై 28, ప్రభాతవార్త ః** భూటాన్ దేవ రాజధాని తింపు నగరంలో ఏషియన్ కరాటే జడ్జ్ ఎగ్జామ్ కండక్ట్ చేయడం జరిగింది. మన రాష్ట్రానికి కర్నూలు జిల్లా తరుపున పి జగదీష్‌కుమార్‌ను ఇండియా తరుపున పంపడం జరిగింది. అక్కడ జరిగిన ఎగ్జామ్‌లో 60 మంది పాల్గొనగా 20 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అందులో మన కర్నూలు నివాసి ఎగ్జామ్‌లో అతి చిన్న వయసులోనే ఉత్తీర్ణత సాధించి మన దేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించారు. ఈసందర్భంగా కర్నూలు నగర కరాటే మాస్టర్లు ఘనస్వాగతం పలికారు. నగరంలోని ఆదర్శ విద్యాసంస్థల యందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆదర్శ పాఠశాల డైరెక్టరు డా.హరికిషన్ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి ఘనత సాధించడం చాల సంతోషంగా ఉందన్నారు. జగదీష్ జడ్జ్ కావడానికి కృషిచేసిన కరాటే ఇండియన అర్గనైజేషన్ జాతీయ ఉప కార్యదర్శి కీర్తన్ కృషి ఎనలేనిద కరాటే మాస్టర్స్ కొనియాడారు. కార్యక్రమంలో ఏబి కరాటే అకాడమీ కోచ్ ఫయాజ్ కుడో అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, టౌన్ కరాటే మాస్టర్స్ అరిఫ్, గౌస్, షకిల్, రాంబాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు. తనను సన్మానించిన అందరికి, కరాటే ఏషియన్ జడ్జ్ కావడానికి కృషిచేసిన కీర్తన్‌కు జగదీష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, జూలై 28, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి దర్శించుకుని కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని తమ్మడపల్లె గ్రామానికి చెందిన గుండ్ర మద్దిలేటి ఆహ్వానం మేరకు శ్రీ పెద్దమ్మ తల్లి మొక్కుబడి కార్యక్రమంలో బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే తేదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం బీసీ ఇందిరారెడ్డి వారి అతిధ్యాన్ని స్వీకరించారు.

# నంద్యాల మున్సిపాల్టిలో ముసలకము.. 20 మంది కౌన్సిలర్లు టిడిపి వైపు చూపు?

### : టిడిపి రాష్ట్ర కార్యదర్శిలో యన్‌యండి ఫిరోజ్‌తో కౌన్సిర్లు బేటీ?

### : ఈ నెల సమావేశంలో పసుపు మయంగా మారనుందా?



**నంద్యాల, జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి**
సాధారణ ఎని ్నకల వరకు వైసిపికి చెందిన కౌన్సిలర్లు టిడిపిని ఓడించడానికి విశ్వప్రయత్నము చేశారు అయితే టిడిపి ప్రభంజనములో నంద్యాల వైసిపి సీటే కాదు రాష్ట్రవా ్యప్తంగా మమమహులే గేలిక కొట్టుకుని పోయారు.అందులో బాగంగా నంద్యాల చివరి వరకు వైపిపి పార్టిదే విజయమంటు జోరుగా పందెలు కోట్ల వరకు జరిగాయి. కాని తాను ఒకటి తలిస్తే దైవము మరోకటి తలుస్తుంది అనే రీతిలో నంద్యాల యన్‌యండి ఫరూక్ 14వేలతో విజయం సాదించారు. దీనితో మున్సిపాల్టిలో ఉన్న వైసిపిలోని 33 మంది కౌన్సిలర్లు డిలా పడ్డారు. అయితే ఇటీవల కొందరు కౌన్సిలర్లు టిడిపి వైపు చూస్తు ఒడముతో నంద్యాల మున్సిపాల్టి వైసిపి ముసలకము పుట్టిందని తెలుస్తోంది. ఇటీవల 4వ వార్డు కౌన్సిలరు తబ్రేజ్ యన్‌యండి ఫిరోజ్‌కు కలివారని సమాచారము. ఈయనే కాకుండా దాదాపు 20మంది వైసిపి కౌన్సిలర్లు టిడిపి నాయుడికి టచ్‌లోకి వెల్లినట్లు సమాచారము.ముఖ్యంగా యన్‌యండి పిరోజ్‌ను హైదరాబాదులో ఈ 20మంది కౌన్సిలర్లు కలిసి వచ్చినట్లు సమారాము ఈనెల 31వ తేదిన నాటికి మున్సిపాల్టి మొత ్తం పసుపు మయం అవుతుందనే వాదనలు వినిపిస్తున్నారు. సాధారణ ఎన్నికల అనంతరము వైసిపి నాయకులు మాకు కనిపించడము మాని వేశారని కనీసము మేము ఫోన్ చేసిన బదులు ఇవ్వడము లేదనే వాదనలు వినిపిస్తున్నారు. ఓటమి చెందిన పిదప మమ్ములను పట్టించుకోవడము లేదని మాకు దిక్కు ఎవరని చాలామంది కౌన్సిలర్లు బహిరంగముగా అంటున్నారు. దీనితో దాదాపు 20 మంది టిడిపి నాయకుడి టచ్లఓకి వెల్లినట్లు సమాచారము త్వరలోనే మున్సిపాల్లి పసుపు మయం కాకా తప్పదనే వాదనలు బలంగా ఉన్నాయి.ఈ నెల సమావేషాలకు కేవలము మూడు రోజుల వ్యవది మాత్రమే ఉంది. ఈ మూడు రోజులు చాలా పసుపు మయం చేయడానికి అనే వాదనలు బలంగా వినవస్తోంది.చూద్దాం ఈ36 గంటలో గంటలలో ఏమి జరుగుతోంది?

# మధ్యాహ్న బడిభోజన పథకానికి.. దాతలు ముందుకు



**నంద్యాల విద్య, జూలై 28, ప్రభాతవార్త ః**
రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకమైన పిఎం పోషన్ డొక్కాసీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథకంలో గ్రామస్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో తమ సంతోషాన్ని పంచుకునే పథకమని తిథిభోజన పథక ఉద్దేశమని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. నేటి నుంచి అమలయ్యే తిథిభోజన పథకానికి విద్యాశాఖ ఇచ్చిన పిలుపు మేరకు 625 మంది దాతలు తమ దాతృత్వాని ్ని, తమ సంతోషాన్ని పిల్లలతో పంచుకోవడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సంఘంలో ఓ మంచి సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈపథకంలో పాల్గొనే వారు తమ సంతోషకరమైన వేళలు పుట్టినరోజు, పెళ్లిరోజు, పూర్వ విద్యార్థుల కలయిక రోజులు బడి పిల్లలతో పంచుకోవడం వల్ల వారు కూడ పెద ్ద అయ్యాక మీలాగనే సంతోషసమయాలు టీచర్లతో పంచుకుంటారని పేర్కొన్నారు. ఏ స్కూల్ అయితే తిథిభోజనం పెట్టగలుగుతున్నారో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అదనపు ఆహారం ఇచ్చిన రోజున మళ్లీ ఫోటోలతో యాప్‌లో పొందుపరచాలని సూచించారు. అయితే పాఠశాలల్లో ఆరోజు మెను ప్రకారం భోజనం పెట్టాల్సి ఉంటుంది దాత ఇచ్చేవి అదనంగా ఉంటాయి. అదనంగా పెరుగు పాయసం వంటి కూడ ఇవ్వవచు . అల్పాహారంగా పండ్లు, తీపి పదార్థాలుఇవ్వవచ్చు ఫాస్ట్‌ఫుడ్, జింక్ ఫుడ్ వంటివి విద్యార్థులకు ఇవ్వరాదు. కొన్ని చోట్ల దాతలు ఇస్తుండగా చాల చోట్ల ఉపాధ్యాయులే తిథిభోజనం పెట్టెందుకు సిద్ధం అవుతున్నారని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యావ్యవస్థ మరింత మెరుగుపడి పాఠశాలలో హాజరుశాతం మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై28, ప్రభాతవార్త**
లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# శ్రావణ మాస ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలి : ఈఓ పెద్దిరాజు



**శ్రీశైలంప్రాజేక్టు, జులై28, ప్రబాతవార్త**
శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ఆగస్టు 05 వ తేది నుండి సెప్టెంబర్ 04 వరకు శ్రావణ మాస ఏర్పాట్లపై దేవస్థానం అయా విభాగాల అదికారులు అప్రమత్తంగా ఉండాలని శ్రీశైలం దేవస్థానం ఈఓ పెద్దిరాజు ఆదికారులను ఆదేశించారు.ఈక్రమంలో ఆయన ఆదివారంనాడు పరిపాలన కార్యలయములోని సమావేశమందిరంలో ప్రదానార్చకులు,ఆయా విభాగాల యూనిట్ అదికారులతో,పర్యవేక్షకులతో,ఇంజనీరింగ్ అదికారులతో,సంబందింత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా ఈఓ పెద్దిరాజు మాట్లడుతూ శ్రావణ మాసంలో భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అన్ని విబాగాల వారు కూడా ముందస్తుగా అయా ఏర్పాట్లును పూర్తి చేయాలని అన్నారు.అదే విధంగా శ్రావణ మాసంలో భక్తులందరికి కూడా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆలయ విబాగాన్ని ఆదేశించారు. అదికారులు,సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు.ప్రతి భక్తుడిని అతిధిగా బావించాలన్నారు.శ్రావణ మాసంలో అధిక సంఖ్యాలో భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు అచరిస్తారని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.క్షేత్రపరిదిలో పారిశుద్యం నిర్వహణాపట్ల తగు చర్యలు తీసుకోవలన్నారు.క్యూలైన్లలో వేచిఉండే భక్తుల సౌకరా ్యర్థం మంచీనీరు, అల్పాహారం, నిరంతరం అందజేస్తుండలన్నారు.ధర్మప్రచారంలో భాగంగా శ్రావణమాసంలో రెండవ మరియు నాల్గవ శుక్రవారా లలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను జరిపించాలన్నారు.ట్రాఫిక్ సమస్యలు తలేత్తకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్రమబద్దీకరణకు చర్యలు చేపట్టాలని భద్రతా విబాగాన్ని ఆదేశించారు.ఈ విషయంపై స్థానిక పోలిస్‌శాఖ సహకారాన్ని పోందాలన్నారు.నిత్యకళారాధన కార్యక్రమాలన్ని యదావిధిగా కొనాసాగించలన్నారు.

## 29న సాగు నీటి పారుదల మండలి సమావేషము



**నంద్యాల, జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి**
ఈనెల 29వ తేదిన కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో నీటిపారుదల మండలి సమావేశము నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదివారము ఒక ప్రకటన లో తెలిపారు. ఖరీఫ్ 2024-25 సంవత్సరము ఖరీఫ్ పంటలకు నీటి విడుదలకు సంబందించి ఈ నెల 29న తేదిన సెంటినరీ హాలుల్లో మద్యహ్నము 3గంటలకు నీటి పారుదల సలమా మండలి సావేషము జరుగుతుందన్నాఉ. నీలం సంజీవరెడి ఓడ సాగరు శ్రీశైలంప్రాజెక్టు తెలుగు గంగ పథకము అయకట్టు ఎస్అర్‌బిసి ప్రాజెక్టు కెసికాలువ అయకట్టు శివభాష్యం సాగరు ప్రాజెక్టు (వరదరాజస్వామి గుడిప్రాజెక్టు)అయకట్టు సిద్దాపురముఎత్తిపోతల పథకము హంద్రీనీవా సుజలస్రవంతి పథకము అయకట్టు చిన్న నీటి వనరులు మరియు ఎపిఎస్ఐడిసి అయకుట్ట తదితర అజెండా అంశాలపై సమాఈవేషము జరుగుతుందనిజిల్లా కలెక్టరు చెప్పారు. జిల్లా కలెక్టరు అద్యక్షతన జరిగే నీటి పారుదల సలమా మండలి సమావేషంలో రాష్ట మంత్రి యన్‌యండి ఫరూక్,రోడ్డు భవనాల శాఖ మ ంత్రి బిసి జనార్దనరెడ్డి నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి ఎమ్మెల్సిలు,, ఎమ్మెయల్‌ఎలు తదితరులు పాల్గొంటారని అ మె చెప్పారు. అంతకు మునుపు ఉదయం 10గంటలకు పిజిఅర్‌యస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతలు స్వీకరించడము జరుగుతుందని చెప్పారు.

## తెలుగుగంగ కాల్వకు 10 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, జూలై 28, ప్రభాతవార్తః**
బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి వెలుగుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వెళ్లె తెలుగుగంగ ఉప కాల్వకు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎఈ దేవేంద్ర ఆదివారం తెలిపారు. పోతిరెడ్డిపాడు నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 18 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుంచి తెలుగుగంగ కాల్వకు 10 వేల క్యూసెక్కుల నీరు, ఎస్ఆర్‌బిసి కాల్వకు 5 వేలు క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 3 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## రౌడీయిజానికి పాల్పడితే ఉపేక్షించం



**నంద్యాల క్రైం, జూలై 28, ప్రభాతవార్త ః**
ప్రజలకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించినా, రౌడియిజానికి పాల్పడినా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని డిఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, తాలూక, త్రీటౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయనతో పాటు వన్‌టౌన్ సిఐ వెంకటచలపతి, టూటౌన్ సిఐ రాజారెడ్డి, త్రీటౌన్ సిఐ నరసింహులు, తాలూక సిఐ దస్తగిరి బాబు, ఎస్ఐ నవీన్‌బాబులతో కలిసి రౌడీషిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా డిఎస్పీ రాజేంద్రనాద్‌రెడ్డి మాట్లాడుతూ నేటి సభ్య సమాజం ప్రశాంతంగా జీవిస్తున్న తరుణంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించినా ఊరుకునేది లేదని చట్టపరిధిలో నేరశిక్ష అర్హులుగా పాత్రులను చేస్తామని సూచించారు. సమాజంలో రౌడీషిటర్లుగా గుర్తింపు పొందితే సమాజంలో విలువలు ఉండవన్నారు. సత్‌ప్రవర్తనతో మెలిగిన నాడే సమాజంలో గౌరవం ఉంటుందని అంతేకాక మీ కుటుంబాల్లో కూడ మిమ్ములను హేళనగా చుస్తారన్నారు. మీ ప్రవర్తనలో మార్పురాకపోతే శిక్షతో పాటు సంఘ బహిష్కరణకు కూడ వెనుకాడేది లేదని హెచ్చరించారు. సమాజంలో సత్‌ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఎపుడైతే మీ ప్రవర్తన సత్‌ప్రవర్తనగా మారుతుందో అప్పుడే పోలీసుల దృష్టిలో ఉంటారని తెలిపారు. మంచిగా బ్రతికిన నాడే సమాజంలో విలువలు ఉంటాయని తెలిపారు. మీ యొక్క పద్దతులు మార్చుకొని మంచిగా జీవించాలని కోరారు. ప్రజాజీవనానికి భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చట్టం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం, శాంతిభద్రతల పరిక్షణ కర్తవ్యంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్‌ల పరిధిలో అయా పోలీస్ అధికారుల అధ్వర్యంలో రౌడీషిటర్లకు, చెడు నడకవారికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. చెడు అలవాట్లకు స్వస్తిపలికి సత్ ప్రవర్తనతో మెలగాలన్నారు. పోలీస్‌శాఖ అదేశాలు, సూచనలు పెడచెవినపెట్టి ప్రజాశాంతికి భంగం కలిగంచే 17 మంది రౌడిషిటర్లపై పిడియాక్టు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఏవరైనా ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పిడియాక్టు అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రౌడీషిటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పోలీస్‌శాఖ గమనిస్తు గట్టి నిఘా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు ఉన్నారు.



## వెంకటాపురం లో వింత ఘటన

### : వేప చెట్టుకు పాలు.. బ్రహ్మం గారి కలజ్ఞానం నిజమైందని భక్తుల విశ్వాసం

### : ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ మహిళలు

**ఆత్మకూరు, జులై 28, ప్రభాత వార్త:** బ్రహ్మంగారి చెప్పిన కాలజ్ఞానం కంప్యూటర్ యుగంలో నిజమవుతుందని చెప్పవచ్చు. ఆదివారం ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వేపచెట్టు ద్వారా పాలుకారి వింత ఘటన చోటుచేసుకుంది, విషయం తెలుసుకున్న గ్రామస్తులు వేప దారు చెట్టు దగ్గరికి వెళ్లి పాలు కారుతున్న దృశ్యాన్ని తిలకించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వింత గడ్డలు చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. గ్రామంలో నివాసం ఉంటున్న మూగి తిమ్మారెడ్డి కలంలో వేప చెట్టుకు పాలు కారడంతో దాదాపు 12 అడుగుల పైనుంచి పాలధార కారుతూనే ఉంది, కొంతమంది జనాలు భక్తి తో వేప చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మంగారు చెప్పినట్లు వేప చెట్టుకు పాలు కారుతుందని తమ ఊరిలో జరగడం చాలా సంతోషకరంగా ఉందని గ్రామ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి వింత ఘటన శ్రీశైలం నియోజకవర్గం లో జరగడం ఆధ్యాత్మిక ప్రాంతానికి నిలయంగా ఈ గ్రామాలు నెలకొన్నట్లు కొందరు భక్తాదులు తెలుపుతున్నారు.



## ఆర్‌యు బాయ్స్ హాస్టల్‌ను అకస్మికంగా తనిఖీచేసిన వైస్ ఛాన్సలర్



**కర్నూలు విద్య, జూలై 28, ప్రభాతవార్తః**
రాయలసీమ విశ్వవిద్యాలయంలో పురుషుల హాస్టల్‌ను మధ్యాహ్నభోజన సమయంలో వర్శిటి ఇంచార్జి వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టికే నాయక్ ఆదివారం అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో వంటశాలను, మెస్ హాల్‌ను ఇంచార్జీ రిజిస్ట్రార్ డా.ఎస్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరికరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిందిగా అధికారులను అదేశించారు. ఉన్నత విద్య కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చే పిజి విద్యార్థులతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్‌లో వసతులు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. అదేసమయంలో విద్యార్థులు కూడ క్రమశిక్షణతో చదువుకుంటూ వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బుట్టా రేణుక



**నందవరం, జూలై 28, ప్రభాతవార్త ః**
వైఎస్సార్‌సీపీ కార్యకర్త పల్లెన్న కుటుంబాన్ని కర్నూలు జిల్లా మాజీ ఎంపీ, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జీ బుట్టా రేణుక పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని టి చామలగూడూర్ గ్రామంలో స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతూల్, వైసీపీ మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం లక్ష్మీనారాయణరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు వీరుపాక్షిరెడ్డి, చమలగూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి రాఘవేందర్‌రెడ్డి, చిరు చైతన్యరెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**కర్నూలు, జూలై 28, ప్రభాతవార్తః**
కరూ ్నలు జిల్లా ఎస్పీ బిందుమాదవ్ అదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యే ్యక దృష్టిసారించారు. నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆధోని, కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆదివారం తెల ్లవారుజామున కార్డన్ సెర్చ్‌దాడులు నిర్వహించారు. కర్నూలు సబ్ డివిజన్ కర్నూలు డిఎస్పీ విజయశేఖర్ అధ్వర్యంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శరిన్‌నగర్‌లో కార్డన్‌సెర్చ్ అపరేషన్ నిర్వహిం చారు. ఈదాడుల్లో ఎలాంటి ధృవపత్రాలు లేని 19 ద్విచక్రవాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసు కున్నారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాస రావు, నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య, రూరల్ సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, కోడుమూరు సిఐ మన్సు రుద్దీన్, సెబ్ పోలీసులు, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, జువేద్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, 100 మంది పోలీసులు పాల్గొన్నారు.

**ఆధోని సబ్ డివిజన్‌లోః** ఆదోని డిఎస్పీ శివ నారాయణస్వామి ఆధ్వర ్యంలో ఆధోని మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఆరుణ్‌జ్యోతి నగర్‌లో దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ఒకరిని అదుపులోకి తీసుకొని 253 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను (రూ.23 వేలు), ఎలాంటి ధృవపత్రాలు లేని 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఏవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఆదోని పట్టణ సిఐలు, ఆదోని ఒకటవ పట్టణ సిఐ తేజమూర్తి, ఆదోని టూటౌన్ సిఐ గోపి, ఆదోని త్రీ టౌన్ సిఐ నరసింహారాజు, ఆదోని తాలూక సిఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌బిసి నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జయసూర్య



**పాములపాడు, జూలై 28, ప్రభాతవార్త ః**
బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఎస్ఆర్‌బిసి గేట్ల దగ్గర పూజలు చేసి నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య నీటిని విడుదల చేశారు. ఆదివారం పోతిరెడ్డిపాడు నుండి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వద్వారా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 18 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి ఎస్ఆర్‌బిసి కాల్వకు ఎమ్మెల్యే గేట్లు ఎత్తి నీటిని విడుదల చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈఏడాది ముందుగానే ఎగువన వర్షాలు కురువడంతో శ్రీశైలం జలాశయానికి వరదనీరు భారీగా వచ్చిచేరడంతో రైతుల అవసరాల దృషా ్ట్య నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతాంగ సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎమ్మెల్యే వెంట ఎస్ఆర్‌బిసి డిఈ రమణ, టిడిపి నాయకులు హరినాథ్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణరెడ్డి, కంబం మోహన్‌గౌడ్, జూటూరు హాఫిజ్, శివశంకర్‌స్వామి, జనసేన ఎం శేషు, మధు, ఎస్ఆర్‌బిసి ఎఈలు ఉన్నారు.